క్లుప్తంగా

అన్నేభవన్‌లో కంప్యూటర్ శిక్షణ



శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందిస్తున్న నిర్వాహకులు

ఏలూరు రూరల్: శుక్రవారం ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పవర్‌పేట అన్నేభవన్‌లో చేపట్టిన ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతి ప్రారంభమైంది. లైన్స్‌క్లబ్ రీడింగ్ యాక్షన్ ప్రోగ్రాం చైర్మన్ వీజీఎంవీఆర్ కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికాలంలో కంప్యూటర్ విజ్ఞానం ప్రతి ఒక్కరికీ అవసరం అన్నారు. హేలాపురి బాలోత్సవ కమిటీ అధ్యక్షుడు ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ కంప్యూటర్ విజ్ఞానం లేకపోతే నేటి సమాజంలో వెనకబడి పోతామన్నారు. అందువల్లనే నామమాత్రపు ఫీజుతో విద్యార్థులు కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నామన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందించడంతో పాటు ఇతరులకు శిక్షణ ఇచ్చేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ విజయకుమార్, కృష్ణారావు, జి శారద చేతుల మీదగా సర్టిఫికెట్లు అందించారు.

పుచ్చలపల్లి సేవలు వెలకట్టలేం



మజ్జిగ కేంద్రం ప్రారంభించిన నాయకులు

ఏలూరు రూరల్: పీడిత ప్రజల ముక్తి కోసం పుచ్చలపల్లి సుందరయ్య ఆహర్నిశలు శ్రమించారని సీపీఎం నగర కార్యదర్శి పి కిషోర్ అన్నారు.శుక్రవారం గాంధీనగర్‌శాఖ కంది విశ్వనాథం ఆధ్వర్యంలో 38వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ జిల్లా కమిటీ సభ్యులు బి సోమయ్య మాట్లాడుతూ తుదిశ్వాస ఉన్నంత వరకూ సుందరయ్య బడుగు, బలహీన వర్గాల కోసం పోరాటం చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనగం గోపీ, ఎం ఇస్సాకు, మాడూరి శ్రీనివాసరావు, చింతాడ వెంకటలక్ష్మీ తదితరులు సుదరయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు.

జగనన్న కాలనీల్లో చురుగ్గా గృహనిర్మాణాలు

- అందుబాటులో నిర్మాణ సామగ్రి
- శరవేగంగా మౌలిక వసతులు

ఏలూరు రూరల్: పేదల ఇళ్ల కోసం ప్రభుత్వం రూ.కోట్ల నిధులు విడుదల చేస్తోంది. మార్కెట్ రేటు కన్నా తక్కువ రేటుకు సిమెంట్, ఐరన్, ఇసుక అందిస్తోంది. పేదలకు అందుబాటులో నిర్మాణ సామగ్రి ఉండేలా కాలనీల్లోనే గోడౌన్లు నిర్మించింది. ఏలూరు, దెందులూరు నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణం చురుగ్గా సాగుతోంది. ఏలూరులో ముగ్గురు, దెందులూరులో నలుగురు హౌసింగ్ అసిస్టెంట్ ఇంజినీర్లు తమ సిబ్బందితో పనులు పర్యవేక్షిస్తున్నారు. వీరితో పాటు మండల తహసీల్దార్, ఈఓపీఆర్డీ, హౌసింగ్ ఇంజినీర్‌కు కలెక్టర్ ప్రత్యేక లక్ష్యం నిర్దేశించారు. దీంతో అధికారులు ప్రతి శనివారం క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు.

ఏలూరు : నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకూ రూ. 68.17 కోట్లు విడుదల చేసింది. పోణంగి, కొమడవోలు, చొదిమెళ్ల జగనన్నకాలనీల్లో మొత్తంగా 22,080 మంది లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు ఆన్‌లైన్‌లో దరకాస్తు చేసుకున్నారు. వీరిలో ఇప్పటి వరకూ 782 మంది ఇళ్లు నిర్మించారు. మరో 851 ఇళ్లు బేస్‌మెంట్ స్థాయికి చేరాయి. వీటితో పాటు 263 ఇళ్లు గోడలు పూర్తి కాగా, 347 ఇళ్లకు పునాదులు వేసారు. కాంట్రాక్టర్ సహకారంతో 15,673 మంది ఇళ్లు పనులు కొనసాగిస్తున్నారు. వీటిలో ఇప్పటికే 5,000 ఇళ్లకు పిల్లర్లు వేసి బేస్‌మెంట్ సైతం నిర్మించారు.

దెందులూరు : నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.13.1 కోట్లు పేదల బ్యాంక్ ఖాతాల్లో వేసింది. దీంతో పాటు కోట్ల రూపాయల సబ్సిడీతో వందల టన్నుల సిమెంట్, ఐరన్, ఇసుక అందించింది. దీనివల్ల లబ్ధిదారులకు ఎంతో మేలు జరిగింది. వీరిలో దెందులూరు నియోజకవర్గం ఏలూరు మండల గ్రామాల నుంచి 3,028 లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకుంటున్నారు. చాటపర్రులో 453 మంది, గుడివాకలంకలో 356, జాలిపూడిలో 321, మాదేపల్లిలో 494, మల్కాపురంలో 213, శ్రీపర్రులో 660, కొమటిలంకలో 107, పైడిచింతపాడులో 164, ప్రత్తికోళ్లలంకలో 236 వీరితో పాటు పెదయాగనమిల్లిలో 21, కోటేశ్వరదుర్గాపురంలో ముగ్గురు పేదలు ఇళ్ల స్థలాలు అందుకున్నారు. ఈ మొత్తం స్థలాల్లో నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి.



పైడిచింతపాడు జగనన్న కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



జాలిపూడి జగనన్న కాలనీలో నిర్మించిన గృహాలు

చురుగ్గా నిర్మాణాలు సాగుతున్నాయి



మా గ్రామంలో ఇళ్ల నిర్మాణ పనులు చరుగ్గా సాగుతున్నాయి. లబ్ధిదారులు ఉత్సాహంగా ఇళ్లు నిర్మించుకుంటున్నారు. లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్నాం. స్థలం లేనివారిని గుర్తించి అధికారుల సహకారంతో స్థలం కేటాయించి పట్టా అందిస్తున్నాం. ట్రాన్స్‌కో అధికారులు కరెంట్ కనెక్షన్లు ఇచ్చారు.

– ముంగర తిమోతీ, సర్పంచ్, పైడిచింతపాడు

మౌలిక వసతులు కల్పించాం



ప్రభుత్వం జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించింది. ఇళ్ల నిర్మాణానికి ఐరన్, సిమెంట్, ఇటుక సులువుగా తరలించేందుకు రోడ్లు నిర్మించాం. దీనివల్ల లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చారు. కాలనీల్లో బోర్లు వేసి, వాటర్ సరఫరాను అందుబాటులోకి తెచ్చాం. ఈ బోరు నుంచి లబ్ధిదారుల ఇళ్లకు పైప్‌లైన్ వేసి నీటి వసతి కల్పించాం.

– బి సోమశేఖర్, తహసీల్దార్

వలంటీర్ల సేవలు అభినందనీయం

ఏలూరు టౌన్: ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ వలంటీర్లు విశేష సేవలు అందిస్తున్నారని రాష్ట్ర సాహిత్య అకాడమీ ఛైర్‌పర్సన్ పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి అన్నారు. వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఏలూరు వన్‌టౌన్‌లోని 7వ డివిజన్ 53 సచివాలయంలో సేవా వజ్ర అవార్డుకు ఎంపికైన వలంటీర్ మోహన్‌ను కార్పొరేటర్ పిల్లంగోళ్ళ శ్రీదేవి, సాహిత్య అకాడమీ ఛైర్‌పర్సన్ శ్రీలక్ష్మి శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ వలంటీర్లు చిత్తశుద్ధితో ప్రజలకు మంచి ఉత్తమ సేవలు అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో వలంటీర్లు కీలకమైన పాత్ర పోషిస్తూ ప్రజలకు అద్భుతమైన సేవలు అందిస్తూ ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. దళారీ వ్యవస్థ లేకుండా సంక్షేమ పాలనలో ప్రజలకు నేరుగా పథకాలు అందేలా చేయటంలో వలంటీర్లు చేస్తోన్న కృషి అభినందనీయమన్నారు.

ఉపాధి కూలీకి గాయం

దెందులూరు: కొవ్వలిలో శుక్రవారం ఉపాధి హామీ పథకంలో నిర్దేశించిన పని చేస్తుండగా గ్రామానికి చెందిన కట్టా నీలిమ కాలు జారి కిందపడింది. దీంతో ఆమె కుడి చెయ్యి విరిగింది. గమనించిన తోటి కూలీలు, గ్రామస్తులు కట్టా నీలిమను వైద్యశాలకు తరలించారు.

టెన్త్ జిల్లా టాపర్ గాయత్రికి సత్కారం

దెందులూరు: పదో తరగతి పరీక్షల్లో ఏలూరు జిల్లా టాపర్‌గా నిలిచిన వట్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పసుపులేటి గాయత్రిని శుక్రవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సత్కరించారు. గాయత్రి 590 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ చూపిందని ఎమ్మెల్యే అభినందించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థులకు చక్కటి అవకాశం కల్పిస్తూ అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి సౌకర్యాలు కల్పిస్తూ విద్యాప్రమాణాలు, ఉన్నత స్థాయికి తీసుకువెళ్తున్నారన్నారు. గాయత్రి కోరుకున్నట్లు ఇంజనీరింగ్ ఉన్నత విద్యాభ్యాసానికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. మేస్త్రీ పనిచేస్తున్న గాయత్రి తండ్రి రమేష్, తల్లి జ్యోతి కుటుంబ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చడమే కాకుండా కూతురు అభ్యున్నతికి, అభివృద్ధికి వెన్నముకలా నిలిచిన తల్లిదండ్రులు, వట్లూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రత్యేకంగా అభినందించారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

పెదపాడు: అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు నిర్వహణ సక్రమంగా ఉండాలని అంగన్‌వాడీ వర్కర్‌ను తహసీల్దార్ జీ విజయ్‌కుమార్ రాజు ఆదేశించారు. మండలంలోని అప్పనవీడులో అంగన్‌వాడీ కేంద్రాన్ని తహసీల్దార్ శుక్రవారం పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని రికార్డులు, స్టాక్‌ను గుడ్లు, ఇతర సామగ్రిని పరిశీలించి వారికి సూచనలు సలహాలు అందించారు.

నవరత్న పథకాలతో పేదలకు మేలు

- ఏలూరు నగరంలో 102వ రోజు గడపగడపకు
- 32వ డివిజన్‌లో పాదయాత్రగా ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే ఆళ్లనాని



పథకాలకు సంబంధించిన బ్రోచర్‌ను లబ్ధిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ళనాని

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న పథకాలతో పేదలకు మేలు చేకూరిందని, దేశంలోనే ఏపీ సంక్షేమ పాలనతో ఆదర్శంగా నిలిస్తోందని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్లనాని చెప్పారు. ఏలూరు నగరంలో 102వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ఏలూరు అశోక్‌నగర్ కేపీడీటీ ఉన్నత పాఠశాల వెనుక రోడ్డులోని అమీనాపేట ఏటిగట్టు కనకదుర్గమ్మ గుడి నుంచి పాదయాత్రగా ఎమ్మెల్యే నాని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. 32వ డివిజన్ కార్పొరేటర్ బండారు సునీత రత్నకుమారి, వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ కార్పొరేటర్ బండారు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నానికి ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు ఏ మేరకు ప్రజలకు అందుతున్నాయనే అంశంపై ఎమ్మెల్యే నాని ఆరా తీశారు. ప్రజలకు సక్రమంగా పథకాలు అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఏనాడు లేనివిధంగా సంక్షేమ పాలనతో పేద వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేలు చేస్తున్నారని చెప్పారు. రాజకీయ చరిత్రలోనే ఎవరూ ఊహించని విధంగా సంక్షేమ పథకాలను ఏ నెలలో అందిస్తామో ముందే చెబుతూ జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన ఏకైక నాయకుడు జగనన్న మాత్రమే అన్నారు. విద్యార్థులకు విద్యాదీవెన, వసతి దీవెన, విద్య కిట్లు, తల్లులకు అమ్మవడి, చేయూత, డ్వాక్రా మహిళలకు వడ్డీ రాయితీ, రుణమాఫీ, కొత్తగా రుణాలు, చిరు వ్యాపారులకు అండగా రుణాలు, రైతులకు రైతు భరోసా, వ్యవసాయ సామగ్రి, ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ, ఆటోవాలాలకు ఇలా అనేక సంక్షేమ పథకాలతో ప్రతి వర్గాన్ని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ ఛైర్మన్ నెరుసు చిరంజీవి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ మంచెం మైబాబు, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, కార్పొరేటర్లు నున్న స్వాతిశ్రీదేవి, జిజ్జువరపు విజయనిర్మల, కలవకొల్లు సాంబ, పోతర్లంక లక్ష్మణ్, పిల్లంగోళ్ళ శ్రీదేవి, జనపరెడ్డి కనకశ్రీరాజేశ్వరి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు మధ్యాహ్నపు బలరాం, వాణిజ్య విభాగం నాయకులు మోటమర్రి సదానందం, ముస్లిం మైనార్టీ నాయకులు రియాజ్ అలీఖాన్, పొలిమేర హరికృష్ణ, తోటకూర కిషోర్, యల్లాపు మోజెస్, లీగల్ సెల్ ఆచంట వెంకటేశ్వరరావు, రామాంజనేయులు, పిట్టా ధనుంజయ్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

పెదవేగి : పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని అటవీశాఖ ఏలూరు డిప్యూటీ రేంజ్ అధికారి కేవీ రామలింగాచార్యులు అన్నారు. పర్యావరణ కొరకు జీవనశైలిలో భాగంగా శుక్రవారం ఏలూరు ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఏలూరు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, సిబ్బంది పెదవేగి మండలం కొండలరావుపాలెం, విజయరాయి, రాయన్నపాలెం, రాట్నాలకుంటలో విస్తృతంగా పర్యటించి ప్రతి ఒక్కరూ పర్యావరణహిత జీవన శైలిని అలవర్చుకోవాలని అవగాహన కల్పించారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	18	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	28	చిక్కుడు కాయలు	80
వంకాయలు (కాంతులు)	34	చామదుంపలు	48
వంకాయలు (తెలుపు)	34	ములక్కాడలు	07-10
బెండకాయలు	24	కంద	58
పచ్చిమిర్చి	44-52	బీట్‌రూట్	38
కాకర కాయలు	40-48	కీరా దోస	40
బీరకాయలు	30	ఫ్రెంచ్‌బీన్స్	86
బీరకాయలు (పందిరి)	40	అల్లం	232
క్యాబేజీ	18	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	30	పాలకూర	08-12
దొండకాయలు	20	చుక్కకూర	08-12
బంగాళదుంపలు	22	తోటకూర	10
ఉల్లిపాయలు	20	గోంగూర	07
గోరుచిక్కుడు	36	పుదీనా	05
దోసకాయలు	12	బఠాణి	--
ఆనబకాయ (1)	10-15	క్యాప్సికమ్	68
పొట్లకాయ(1)	15	చిలకడదుంప	30

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	06
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	21
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	11
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	25

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	07
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	05
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	01
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	06
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	07
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	10
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	09.00	4794	33
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	28
ఏలూరు -తిరుపతి	16.00	4830	11

తల్లిదండ్రుల చెంతకు తెలంగాణ విద్యార్థి

- డయల్ 112కు కాల్ చేయగా క్షణాల్లో స్పందన
- బాధిత వ్యక్తులను కాపాడిన పోలీసులు



విద్యార్థి ప్రసాదరెడ్డిని తండ్రి శ్రీకాంత్ రెడ్డికి అప్పగిస్తున్న పోలీసులు



కాశీని బంధువులకు అప్పగించిన చేబ్రోలు ఎస్సై స్వామి

ఏలూరు టౌన్: ఇంటర్ పరీక్షల్లో ఫెయిలవడంతో మనస్థాపం చెంది ఇంటి నుంచి బయటకు వచ్చిన తెలంగాణ విద్యార్థి ఏలూరు చేరుకున్నాడు. అతని స్నేహితుడి సమాచారంతో అప్రమత్తమైన విద్యార్థి తండ్రి డయల్ 112కు కాల్ చేయడంతో పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్సై క్రాంతిప్రియ ఏలూరు టూటౌన్ పోలీసులను అప్రమత్తం చేశారు. క్షణాల్లో ఏలూరు టూటౌన్ పోలీసులు వెళ్లి విద్యార్థిని క్షేమంగా స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చారు. శుక్రవారం విద్యార్థి ప్రసాదరెడ్డిని తండ్రికి అప్పగించడంతో వాళ్లంతా సంతోషం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.. తెలంగాణ రాష్ట్రం వికారాబాద్‌కు చెందిన ఎస్. ప్రసాదరెడ్డి ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఫెయిల్ అయ్యాడు. విద్యార్థి మనస్థాపంతో ఇంటినుంచి బయటకు వచ్చాడు. ఏలూరు పాతబస్టాండ్ సమీపంలోని ఒక మొబైల్‌షాపులో పాడైన తన సెల్‌ఫోన్ స్క్రీన్ వేయించుకున్నాడు. డబ్బులు లేకపోవటంతో తన స్నేహితుడికి కాల్ చేసి సెల్‌ఫోన్ షాపుకు ఫోన్‌పే ద్వారా డబ్బులు వేయించాడు. ఇదే విషయాన్ని స్నేహితుడు విద్యార్థి తల్లిదండ్రికి తెలియజేశాడు. వెంటనే అప్రమత్తమైన తండ్రి శ్రీకాంత్‌రెడ్డి సెల్‌ఫోన్ షాపు యజమానికి ఫోన్ చేసి మీషాపుకు వచ్చిన వ్యక్తి తన కుమారుడని, ఇంటర్‌లో ఫెయిల్ కావడంతో మందలించామనే బాధతో ఇంటి నుంచి బయటకు వచ్చాడని, అతడ్ని పట్టుకోవాలని చెప్పగా షాపు యజమాని వెంటనే డయల్ 112కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాడు. క్షణాల్లో ఏలూరు టూటౌన్ సీఐ చంద్రశేఖర్ ఆదేశాలతో సిబ్బంది సెల్‌ఫోన్ షాపుకు చేరుకున్నారు. విద్యార్థిని స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం తండ్రి ఏలూరు టూటౌన్‌కు చేరుకోగా విద్యార్థిని అప్పగించారు.

ప్రాణాలు కాపాడిన డయల్ 112

తన భార్యతో మనస్పర్ధలు రావటంతో జీవితంపై మనస్థాపానికి గురై తాను ఇక జీవించి ఉండడం వ్యర్థమని భావించి చనిపోయేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తిని పోలీసులు రక్షించారు. చేబ్రోలుకి చెందిన కాశీ అనే వ్యక్తి తన భార్యతో గొడవలు నేపథ్యంలో శుక్రవారం చనిపోతానని చెప్పి ఇంటి నుంచి బయటకు వచ్చారు. తాను చనిపోయేందుకు సిద్ధంగా ఉన్నానని వీడియో పెట్టటంతో కుటుంబ సభ్యులు కంగారుపడ్డారు. సాయిరామ్‌పేటకు చెందిన బాధితుడి బంధువు ప్రసాద్ అనే వ్యక్తి ఏలూరు జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 112కు ఉదయం 11.26 గంటలకు ఫోన్ చేసి చెప్పారు. వెంటనే కంట్రోల్ రూమ్ ఎస్సై క్రాంతి ప్రియ చేబ్రోలు ఎస్సై స్వామికి సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన ఎస్సై తన సిబ్బందిని అప్రమత్తం చేశారు. కేవలం 10 నిమిషాల్లోనే ఘటనా స్థలానికి చేరుకుని కాశీ అనే వ్యక్తిని కాపాడారు. అతడ్ని కాపాడటంలో కానిస్టేబుల్ కృష్ణారావు, మహిళా సంరక్షణ కార్యదర్శి దుర్గారాణి కీలకంగా వ్యవహరించారు. కాశీ అనే వ్యక్తిని రక్షించిన పోలీసులను వారి కుటుంబ సభ్యులు అభినందించారు.

యువత వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేసుకోవాలి



వ్యక్తిత్వ వికాస కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అతిథులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): యువత తమ వ్యక్తిత్వ వికాసాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని, వ్యక్తిత్వ వికాసంతోనే అనుకున్న లక్ష్యాలను చేరుకోవడం శులభతరమవుతోందని సెట్‌వెల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎండీహెచ్ మెహరాజ్ సూచించారు. ఏపీ యువజన సర్వీసుల శాఖ, సెట్‌వెల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లాస్థాయి శిక్షణ కేంద్రంలో ఐటీఐ విద్యార్థులకు వక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెరీర్ కౌన్సిలర్ ఆర్. విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని, పట్టుదలతో చదివి జ్ఞానం సంపాదించాలని, జ్ఞానంతోనే లక్ష్యాలను సాధించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ ఎస్. ఉగాది రవి, యూత్ ప్రొఫెషనల్ అధికారి ప్రవీణ్ కృష్ణ, మేనేజర్ పీవీఎన్ సత్యనారాయణ, ఏఓ కేజే కెనడీ, పసుపులేటి ప్రసాదరావు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలకు గుర్తింపు

ఉంగుటూరు: ప్రభుత్వానికి వలంటీర్ల సేవ ఎంతో అవసరమని ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి వలంటీర్లు ఎంతగానో సహకరించాల్సి ఉందన్నారు. వలంటీర్లకు వందన కార్యక్రమంపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమ ప్రసారాన్ని ఎంపీపీ టీవీలో శుక్రవారం ఉంగుటూరు పంచాయతీ కమ్యూనిటీ హాలు వద్ద వీక్షించారు. ఈ సందర్భంగా వలంటీర్లనుద్దేశించి ఎంపీపీ మాట్లాడుతూ వలంటీర్లు సేవలను గుర్తించి ప్రభుత్వం పురస్కారాలు అందజేస్తున్న విషయాన్ని గ్రహించాలని కోరారు. పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు మంద జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి గిరిధర్, వలంటీర్లు పాల్గొన్నారు.

పథకాలపై దుష్ప్రచారం తగదు

దెందులూరు: ఉపాధి పనుల్లో దొంగ మస్తర్లు వేయడానికి నిరాకరించినందుకు మేట్లను దూషించి దౌర్జన్యం చేసి గాయపరిచిన కడగల మౌనిక, లక్ష్మి, వంజరపు ప్రశాంతి, అంట్ల రజనీకుమారి, వంజరపు సావిత్రి సీతంపేటలో వైఎస్సార్‌సీపీ నాయకులపై నిందలు వేయడం, పథకాలపై దుష్ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని వైసీపీ గ్రామ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్ అన్నారు. శుక్రవారం సీతంపేటలో సర్పంచ్ పరసాకనకరాజు, శింగవరం- కొమిరేపల్లి వైఎస్సార్ సీపీ కన్వీనర్ గోదాసు పల్లంరాజు, కోటిపల్లి సురేష్ విలేకరులతో మాట్లాడారు. సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి పథకం మేట్లపై జరిగిన దాడిలో పోలీస్‌స్టేషన్‌లో ఇప్పటికే కేసు నమోదయ్యిందన్నారు. వంజరపు ప్రసాద్ వికలాంగుడు కాకపోయినా పెన్షన్ ఇవ్వాలని సచివాలయ సిబ్బందిపై ఒత్తిడి చేయడం వారిని దుర్భాషలాడటం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు.

బీజేపీ ఏలూరు పార్లమెంటరీ కన్వీనర్‌గా తపన చౌదరి

ఏలూరు రూరల్: ఏలూరు పార్లమెంటరీ బీజేపీ కన్వీనర్‌గా గారపాటి సీతారామంజనేయచౌదరి (తపన చౌదరి) నియామయమయ్యారు. శుక్రవారం గన్నవరంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఆధ్యక్షతన భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. సోమువీర్రాజు ఏలూరు పార్లమెంటరీ బీజేపీ కన్వీనర్‌గా తపన చౌదరిని నియమించారని జిల్లా బీజేపీ అధ్యక్షుడు కె సుధాకర్ వెల్లడించారు.

రీసర్వేపై గ్రామసభ

పెదపాడు: సమగ్ర రీ సర్వే వల్ల భూ సమస్యలు పరిష్కారమవుతాయని, రైతులకు ఎంతో ప్రయో జనకరమని పెదపాడు మండల స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు తెలిపారు. శుక్రవారం బూరాయిగూడెంలో గ్రామ సభ నిర్వహించారు. రైతులకు రీ సర్వేకు అవగాహన కల్పించారు. మండల సర్వేయర్ కోదండరామ్, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.